# నారా భువనేశ్వరికి అడుగడుగునా జనం నీరాజనం



**కావలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరికి జనం అడుగడుగునా నిరీక్షించి నీరాజనం పలికారు. ఆమె రాకను పురస్కరించుకుని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం నిరీక్షించారు. ఆమె రావడంతో నాయకులు, జనం చుట్టుముట్టి బొకెలు అందజేశారు. నిజం గెలవాలి పర్యటనలో భాగంగా ఆమె నెల్లూరుకు వెళ్తూ మార్గమధ్యంలోని కావలి పట్టణ 31వ వార్డులో ప్రజలు ఆపి ఘనస్వాగతం పలికారు. ఆమెను దుశ్శాలువాలతో సత్కరించి పూలబొకెలు అందజేశారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు మనస్థాపం చెంది మృతి చెందిన వారి కుటుంబాలను నారా భువనేశ్వరి పరామర్శించారు. 3 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. 31వ వార్డులో టిడిపి వార్డు ఇన్‌చార్జ్ మంచాల ప్రసాద్, వార్డు అధ్యక్షులు మక్కిన హరిబాబుల ఆధ్వర్యంలో ఆమెకు ఘనస్వాగతం పలికారు. మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. మహిళలతో ఆమె ముచ్చటించారు.తెలుగుదేశం పార్టీ జిందాబాద్, నారా చంద్రబాబునాయుడు జిందాబాద్ అన్న నినాదాలతో ఆ ప్రాంతం హోరెత్తింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## హైవే డెకాయిట్ కేసులో నిందితులకు రెండేళ్లు జైలు శిక్ష, జరిమానా

**కోవూరు,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** జాతీయ రహదారిపై దారి దోపిడీలకు పాల్పడుతూ సెల్‌ఫోన్‌లు, నగదు అపహరిస్తున్న కేసులో నిందితులు ముగ్గురికి రెండేళ్లు జైలు శిక్ష , ఒకొక్కరికి 5 వేలు జరిమానా విధిస్తూ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె. కాత్యాయిని తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు దగదర్తి పోలీస్ లిమిట్స్ పరిధిలో జాతీయ రహదారిపై 2016వ సంవత్సరంలో ముద్దాయిలు సీహెచ్ ప్రసంగి, ఎస్. సునీల్, ఎస్ అనిల్ అనే ముగ్గురు ఉలవపాళ్ల సమీపంలో జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీలో డ్రైవర్లను, క్లీనర్లను బెదిరించి వారి వద్ద నుంచి సెల్‌ఫోన్లు, డబ్బులు అపహరించి పారిపోయారు. ఈ మేరకు అప్పటి దగదర్తి పోలీస్‌స్టేషన్ సీఐ ముత్యాలరావు పర్యవేక్షణలో ఎస్సై గంగా వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా.. ముగ్గురు ముద్దాయిలకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష, 5 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున సీహెచ్ మాల్యాద్రి వాదించారు.

## అభివృద్ధి పనులపై సర్వసభ్య సమావేశం

### - అధికారుల పనితీరుపై ప్రజాప్రతినిధులు మండిపాటు

**సైదాపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పలుగోటి పెంచలమ్మ అధ్యక్షతన గ్రామాల్లోని ప్రజా సమస్యలు, మండల స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై గురువారం వివిధ శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై ప్రజాప్రతినిధులకు వివరించారు. సభ జరుగుతుండగా జడ్పీటీసీ సభ్యులు చిత్తలూరి పోలయ్య మాట్లాడుతూ సైదాపురం మండలంలో అక్రమ మైనింగ్ తెల్లరాయి తవ్వకాలు విచ్చలవిడిగా నిర్వహించి కోట్లాది రూపాయలు కొందరు దోచుకొని వెళ్తుంటే స్థానిక రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ మైనింగ్ తవ్వకాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఎక్కడ పడితే అక్కడ గుంతలు ఉండటంతో మూగజీవులకు ప్రాణహానీ ఏర్పడుతుందని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులమై ఉండి కూడా ఏమి చేయలేని పరిస్థితి నెలకొందనిఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మర్లపూడి ఎంపీటీసీ సభ్యులు కుంచం శ్రీనివాసులు మాట్లాడుతూ కృష్ణారెడ్డిపల్లి గ్రామంలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్‌కు సంబంధించి జరిగిన ఫుడ్ వర్క్ ప్లాస్టింగ్ పనులు పూర్తి అయినా ఇంత వరకు అధికారులు బిల్లులు మంజూరు చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని కనీసం ఫోన్ కూడా ఎత్తని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వేళ ఎన్నికల కోడ్ అమలైతే బిల్లులు రాని పక్షంలో తన కుటుంబం రోడ్డున పడుతుందని ఉన్నతాధికారులు స్పందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్ తవ్వకాలపై అధికారులు దాడులు



**సైదాపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో అక్రమ మైనింగ్ తెల్లరాయి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాలపై జిల్లా మైనింగ్, విజిలెన్స్ అధికారులు గురువారం సాయంత్రం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో ఉన్న దేవరతిప్ప కొండ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఎటువంటి అనుమతులు లేకుండా తెల్లరాయి వెలికి తీస్తున్న రెండు ఇటాచి మిషన్లను తెల్లరాయి తరలిస్తున్న ఒక టిప్పర్‌ను అధికారులు స్వాధీన పరుచుకుని సీజ్ చేశారు. సీజ్ యంత్రాలను మైనింగ్ అధికారులు స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించడం జరిగిందని ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. మండలంలో ఇంకా అక్రమ తెల్లరాయి తవ్వకాలపై దాడులు జరుగుతున్నాయి.

## బిసి హాస్టల్‌కు అద్దెభవనం మార్పుకు సన్నాహాలు

**బుచ్చి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని బిసి బాలికల కళాశాలకు అద్దెభవనంలోని కళాశాలను మరోక భవనంలోకి మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నటు ,, బిసి సంక్షేమాధికారి శ్రీదేవి తెలిపారు.బుచ్చిరెడ్డిపాళెంలోని కాలేజిలకు అనుకూలంగా ఉండేందుకు ప్రత్యేకంగా భవనం కోసం సన్నాహాలు చేస్తున్నట్లు ఆమె చెప్పారు.హాస్పటల్స్‌కు అనుకూలంగా సమీపంలో మంచి భవనం హాస్టల్‌కు ఇచ్చేవారు ఉంటే సంప్రదించాలని ఆమె కోరారు. ప్రస్తుతం ఉన్న భవనం కళాశాలలకు దూరం అయినందున మారుస్తున్నట్లు ఆమె తెలిపారు.

## పొగాకు బ్యారన్ దగ్ధం

**వింజమూరు ,ఫిబ్రవరి1,ప్రభాతవార్త :** వింజమూరు మండలం గుండెమడకల గ్రామంలో నిమ్మకంటి కొండస్వామి, కృష్ణయ్యకు చెందిన పొగాకు బ్యారన్ గురువారం దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. బ్యారన్‌లోని పొగాకు గొట్టంపై పడడంతో మంటలు చెలరేగి ప్రమాదం జరిగినట్లు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ఈప్రమాదంలో సుమారు నాలుగున్నరలక్షల రూపాయల నష్టం వాటిల్లిందని బాధిత రైతులు తెలిపారు.



## విధుల్లో చేరిన ఆత్మకూరు నూతన కమీషనర్

**ఆత్మకూరు,ఫిబ్రవరి1,ప్రభాతవార్త :** ఆత్మకూరు మున్సిపల్ నూతన కమీషనర్ గా షేక్ ఫజులుల్లా గురువారం విధుల్లో చేరారు. ఈయన ప్రకాశం జిల్లా చీమకుర్తి మున్సిపల్‌కమీషనర్‌గా పనిచేస్తు ఆత్మకూరు మున్సిపాల్టీకి బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న మున్సిపల్ కమీషనర్ నాగేశ్వరరావ్ గుంటూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణ తాగునీటి, పారిశుధ్య సమస్యలు, పట్టణ పరిస్థితిని త్వరగా అధ్యయనం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఎరువుల దుకాణాలు తనిఖీ

**సైదాపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురం, గిద్దలూరు గ్రామంలో ఉన్న ఎరువుల దుకాణాలను ఇంటర్నెల్ స్వ్కాడ్ బృందం అయిన వింజమూరు ఏడీఏ రామిరెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణం నందు గల ఎరువులు, పురుగు మందుల లైసెన్సులను ఆయన పరిశీలించారు. అనంతరం రామిరెడ్డి మాట్లాడుతూ రైతులకు అవసరాలకు అనుగుణంగా దుకాణాల్లో ఎరువుల నిల్వలు ఉంచాలని తెలిపారు. నాణ్యత కలిగిన ఎరువులను, పురుగు మందులను రైతు భరోసా కేంద్రంలో ఉన్న మాదిరిగానే దుకాణాలు ద్వారా నిర్వహించాలని అన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారిణి హైమావతి, సిబ్బంది ఉన్నారు.

# సర్వేపల్లిలో అట్టహాసంగా వైఎస్ఆర్ ఆసరా సంబరాలు

**వెంకటాచలం,ఫిబ్రవరి01ప్రభాతవార్త** సర్వేపల్లిలో వ్యవసాయ శాఖా మంత్రి డాక్టర్ కాకాణీ గోవర్ధన్ రెడ్డిచే నాల్గవ విడత ఆసరా సంబరాలు గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణీ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పోదుపు మహిళలకు ఇచ్చిన హామీ మేరకు రాష్టంలోని 78.94 లక్షల అక్కా,చెల్లమ్మలు బ్యాంకులకు చెల్లించాల్సిన రూ.25.571 కోట్ల రుణమొత్తాన్ని నాలుగ విడతలలో చెల్లించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 4,063 పోదుపు సంఘలకు రూ.122 కోట్లు



బ్యాంకులలో జమ చేశారు. వెంకటాచలం మండలంలోని 832 స్వయం సహాయక సంఘాలలోని 8,212 మంది సభ్యులకు 4విడతలలో ఆసరా కింద రూ.25.07 కోట్ల రూపాయిలు జమ చేసినట్లు మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి కాకాణీ సర్వేపల్లి గ్రామంలోని రిజర్వాయర్‌లో చేప పిల్లలను వదిలారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి సాంబశివా రెడ్డి, యంపీపీ మంద కవితా, యంపీడీఓ నాజూమునీసా, వైస్ యంపీపీ కనుపూరు కోదండరామి రెడ్డి,జిల్లా వైసిపి అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య,నాయకులు ప్రభాకర్ రెడ్డి, రఘునందన రెడ్డి, మోహన్ నాయుడు, తదితరులున్నారు.

# నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులో ఉండాలి


**నెల్లూరు ఫిబ్రవరి 1, ప్రభాతవార్త-వైద్యం** ప్రజలందరికి నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య ఆదేశించాడు. గురువారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశమందిరంలో పెంచలయ్య అధ్యక్షతన పట్టణ ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులు, ప్రత్యేక వైద్యాధికారుల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్యాధికారులందరూ తమ కార్యనిర్వహణ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించాడు. స్పెషలిస్టు డాక్టర్లు అందించే



వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, వారు దర్శించే తారీఖుల షెడ్యూల్‌ని ప్రజలకి అందుబాటులో ఉంచాలన్నాడు. జగన్ ఆరోగ్య సురక్ష ఫేజ్-1లో రెఫర్ చేసిన వారిపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నాడు. ఆరోగ్యశ్రీ ప్రాధాన్యతలను గురించి ప్రజలకు విపులంగా తెలియచేయాలన్నాడు. ఈనెల 9న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం జరుగుతుందని, 1 నుండి 19ఏళ్ళ వయస్సు ఉన్న పిల్లలకు నిర్ధేశించిన మోతాదులో ఆల్‌బెన్‌డజోల్ మాత్రలను మిగించాలని, పిల్లలందరికి సకాలంలో వ్యాధి నిరోధక టీకాలివ్వాలన్నాడు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ రమేష్, బి శ్రీనివాసరావు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# కనుపూరుపల్లిలో విజయీభవ యాత్ర

**ఆత్మకూరు,ఫిబ్రవరి1,ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వంలో గ్రామస్థాయి నుంచి జరుగుతున్న అభివృద్ధిని చూసి మాట్లాడాలే కానీ ఎవరో రాసిచ్చింది చదివి ఆరోపణలు చేయడం సమంజసం కాదని , కడప నుండి ఇచ్ఛాపురం వరకు ప్రతి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి ప్రతిపక్ష నాయకులు మాట్లాడాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు మండలం కనుపూరుపల్లిలో విజయీభవ యాత్రను నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అందచేస్తున్న సంక్షేమ పథకాల గురించి అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.
గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మాణాలు పూర్తిచేసుకున్న సైడ్ డ్రైన్లను



ప్రారంభోత్సవాలు నిర్వహించారు. సిసి రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం విజయీభవ యాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట ఆలడుతూ ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధి , సంక్షేమపథకాల గురించి వివరించేందుకే విజయీభవ యాత్ర నిర్వహిస్తున్నా మన్నారు. ఇప్పటి వరకు గ్రామంలో సంక్షేమాభివృద్ధి ్ధకి జగనన్న 5.25కోట్లు నిధులు అందజేశారని, గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా 12లక్షలు ఎస్‌ఆర్‌జి ఎస్ ద్వారా 2లక్షలు అభివృద్ధి పనులకు అందజేశామన్నారు. రాష్ట్ర ప్రజలకు ఎం చేస్తారో వారు ఏమీ కోరుకుంటున్నారో కూడా అవగాహన లేకుండా ప్రచారాలు చేసుకుంటూ పోతున్నారని, ఇలాంటివి ప్రజలు అసలు పట్టించుకోరని, ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం పనులను చూడాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో రాష్టంలోని ప్రతి గ్రామం , ప్రతి కుటుంబం అభివృద్ధిలోకి వచ్చిందని , 175కి175 స్థానాల్లో వైఎస్‌ఆర్‌సిపి అభ్యర్థులను గెలిపించి ప్రజలే జగనన్నకు బహుమానంగా అందజేస్తారని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పేదలందరికీ ఇళ్ళు ఇవ్వడమే నా టార్గెట్

**నెల్లూరు ఫిబ్రవరి 1, ప్రభాతవార్త-వైద్యం** టీడీపీ అధికారంలోకి రాగానే ప్రతిపేదవాడికి పక్కా గృహాలను అందించడమే నా టార్గెట్ అని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ వక్కాణించాడు. గురువారం నగరంలోని 51వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నాడు. మధుర స్వీట్స్, నక్కలోళ్ళ సెంటర్, బోసుబొమ్మ తదితర ప్రాంతాల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పర్యటించాడు. ఈ సందర్భంగా ఆయనకు ఆ ప్రాంతాలోని నేతలు పూలమాలలువేసి, బాణాసంచా పేల్చి ఘనస్వాగతం పలికాడు. ఈ సందర్భంగా ఒక రిక్షా కార్మికుడికి, కొత్త రిక్షాను అందచేసి, దానిని తొక్కాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతాల్లో బుట్టలు అమ్ముకుని జీవించేవాళ్ళు 300వందల నుండి 400 రూపాయల కూలీలతో జీవిస్తుంటారని తెలిపాడు. అయితే వాటిని కొనుగోలు చేసేవాళ్లు తగ్గిపోయారని, ఎక్కువగా



ప్లాస్టిక్ కొనుగోలు చేస్తున్నారన్నాడు. అలాంటి నిరుపేదలకు, వారి పిల్లలకు ప్రభుత్వాలు చేయూతనివ్వాలన్నారు. బాడుగలు కట్టుకోలేని పేదలను గుర్తించి, వారికి ఇళ్ళు అందచేయాల్సిన వైసీపీ ప్రభుత్వం టీడీపీ కట్టిన టిడ్కో గృహాలకు తమపార్టీ రంగులు వేసుకుని కూడా, ఆ గృహాలను పేదలకు అందించకపోవడం ధౌర్భాగ్యమన్నాడు. నగరానికి టీడీపీ హయాంలో 43వేల ఇళ్లను మంజూరు చేయించానని ఆయన గుర్తుచేశాడు. రాష్ట్రవ్యాప్తంగా 11లక్షల ఇళ్ళను కట్టడం జరిగిందన్నాడు. మిగతా ఇళ్ళు పలు స్టేజీల్లో ఉన్నాయన్నాడు. చంద్రబాబు చెప్పిందే ఒకటేనని, ఎంతఖర్చు అయినా పర్వాలేదని ప్రతి మహిళ తన భర్త, బిడ్డలతో సొంతింటిలో ఉండేలా చూడాల్నాడన్నాడు. పేదల కలని కలగానే జగన్ మార్చేశాడని మండిపడ్డాడు. గతంలోనే మనపార్టీ రంగులను వేద్దామంటే ఆనాడు చంద్రబాబే వద్దన్నాడన్నాడని నారాయణ తెలిపాడు. టిడ్కో ఇళ్ళ వద్ద ఎస్టీఎస్‌రోడ్లు, అండర్‌గ్రౌండ్ స్టోరేజీ, నిరుపేదల పిల్లలు ఆడుకునేందుకు కోట్లరూపాయలు వెచ్చించి అందమైన పార్కులు ఏర్పాటుచేయడం జరిగిందన్నాడు. వీటన్నింటిని ఈ ప్రభుత్వం నాశనం చేసిందని పొంగూరు విమర్శించాడు. 2024లో టీడీపీ అధికారంలోకి రావడం తధ్యమని, అప్పుడు ఖచ్చితంగా ప్రతిఒక్క నిరుపేదకి ఇళ్ళు ఇస్తానని ఆయన హామీఇచ్చాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, కప్పిర రేవతి, ప్రశాంత్, వాసు, ఖయ్యూమ్, రాజేష్ సందేష్, బున్ని, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకయ్య, సుబ్బారావు కుటుంబాలను పరామర్శించిన భువనేశ్వరి

**నెల్లూరు ఫిబ్రవరి 1, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గత ఏడాది 9వనెల, 14వ తారీఖున అరెస్టు అయి, జైలుపాలవడంతో, అరెస్టు సమయంలో టీడీపీ కార్యకర్త, చంద్రబాబు అభిమాని అయిన నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 29వ డివిజనులో ఆనం వెంకటరెడ్డి నగర్లో నివాసం ఉంటున్న రేగల వెంకయ్య తీవ్ర మనస్తాపానికి గురై, గుండెపోటుతో మృతిచెందాడు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని నేడు నిజం- గెలవాలి కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి గురువారం రేగల వెంకయ్య నివాసానికి చేరుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి



కుటుంబసభ్యులకు రూ. 3లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే 41వ డివిజను పరిధిలోని ఇరగాళమ్మ సంఘంలో నివాసం ఉంటున్న పూల సుబ్బారావు కూడా గుండెపోటుతో మృతి చెందాడు. సుబ్బారావు కుటుంబానికి సైతం రూ.3లక్షల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. వారికి నేనున్నానంటూ ఆ కుటుంబాలకు భువనేశ్వరి మనోధైర్యాన్ని నింపారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ, పనబాక లక్ష్మి, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, తడకపల్లి సుధారాణి పాల్గొన్నారు.

## బోగిరి మణెమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన కావ్య కృష్ణారెడ్డి



**బిట్రగుంట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** బోగోలు మాజీ సర్పంచ్ బోగిరి మణెమ్మ ఆదరణ కూటమి కార్యక్రమంలో గురువారం కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. బోగిరి మణెమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా కావ్య కృష్ణారెడ్డి మాట్లాడారు. బోగోలు మాజీ సర్పంచ్‌గా చేసిన సేవలు, అభివృద్ధిని కొనియాడారు. పేద,బడుగు, బలహీన వర్గాలకు ఒక మహిళా సర్పంచ్‌గా ఆమె చేసిన సేవలు అమోఘమన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, యేసుక్రీస్తు ఆ కుటుంబానికి ధైర్యం కల్పించాలని కోరారు.అనంతరం బోగోలు బేతనీయపేటలో గుర్రంకొండ ఆదిలక్ష్మి ఆదరణ కూటమిలో, పాతపాలెంలో కొండూరు వెంకటేశ్వర్లు ఉత్తరక్రియల్లో కూడా పాల్గొని వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ సభ్యులు చిలకపాటి వెంకటేశ్వర్లు, సాతుపాటి సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాడు నూతన ఎంపిడిఒగా మనోహర్‌రాజ్



**మర్రిపాడు ,ఫిబ్రవరి1,ప్రభాతవార్త :** మర్రిపాడు మండల పరిషత్ ఎంపిడిఒ మనోహర్‌రాజ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌లో ఎఒగా పనిచేస్తూ బదిలీపై మర్రిపాడుకు ఎంపిడిఒ వచ్చారు. ఆయన గురువారం బాధ్యతలను స్వీకరించారు.

## సాయి మందిరంలో ప్రవాసాంధ్రులు అన్నదానం



**బిట్రగుంట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని స్వర్గీయ అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం ఛారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ ప్రవాసాంధ్రులైన బచ్చు కృష్ణకుమార్, సంధ్యా దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అల్లూరు మండలం నార్తు ఆమలూరు గొల్లపాలెం అనాధ ఆశ్రమం నిర్వాహకులు శరత్‌చంద్రబాబు, సాయి సేవకులు పాల్గొన్నారు.

## జయచంద్రనాయుడు సహకారంతో ఉచిత కంప్యూటర్ శిక్షణ




**కావలి రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు, ప్రముఖ వ్యాపారవేత్త, రోహిణి ఆక్వా నీడ్స్ అధినేత వేలూరు జయచంద్రనాయుడు సహకారంతో సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో గురువారం కావలి పట్టణంలోని రోటరీ క్లబ్ నందు 50 మంది నిరుద్యోగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వేలూరు జయచంద్రనాయుడు మాట్లాడుతూ నిరుద్యోగులు కంప్యూటర్ శిక్షణ పొందితే ఏ రంగంలోనైనా పని చేసుకోవడానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా ఉచిత కంప్యూటర్ శిక్షణా తరగతులు ప్రారంభించడం చాలా సంతోషంగా వుందన్నారు. కంప్యూటర్ శిక్షణ పొందిన వారందరికి ఉద్యోగవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్ సురేంద్రను అభినందించారు. గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ మా సంస్థ ద్వారా దాతల సహకారంతో ఎన్నో శిక్షణా కార్యక్రమాలు ద్విగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిరుద్యోగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణా తరగతులను వేలూరు జయచంద్రనాయుడు సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా దాత వేలూరు జయచంద్రనాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణ పొందనున్న 50 మందికి కావలి వైకుంఠపురంలోని నైస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్‌లో శిక్షణను రెండు నెలల పాటు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సేవా సభ్యులు యం.అజిత్‌బాబు, యం.వి.యస్.ప్రసాదరావు, నేలటూరి శివప్రసాదరెడ్డి, షేక్ ఖాదర్‌బాషా, కంప్యూటర్ ఎడ్యుకేషన్ నిర్వాహకులు వెంకారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతిని కలిసిన దామిశెట్టి



**కావలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** భారత మాజీ ఉపరాష్ట్రపతి పద్మవిభూషణ్ ముప్పవరపు వెంకయ్యనాయుడుని కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి డాక్టర్ దామిశెట్టి బాలసురేష్‌బాబు కలిశారు. గురువారం హైదరాబాద్‌లో వెంకయ్యనాయుడుని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.

## వికలాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ చేసిన పసుపులేటి సుగుణమ్మ



**కావలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ సతీమణి సుగుణమ్మ దివ్యాంగులకు ట్రైసైకిళ్ళను పంపిణీ చేశారు. పట్టణంలోని 40వ వార్డుకు చెందిన రావినూతల వెంకట్రావు, 1వ వార్డుకు చెందిన నెల్లూరు అజయ్‌కుమార్, సర్వాయపాళెంకు చెందిన మందా మాల్యాద్రిలకు ఆమె స్వీయ నిధులతో ట్రైసైకిళ్ళను సుగుణమ్మ అందజేశారు. ఆమె ఇటీవల పలు ప్రాంతాలలో పర్యటిస్తున్న సందర్భంగా దివ్యాంగులు ట్రైసైకిళ్లు కావాలని కోరారు.దీంతో ఆమె స్పందించి ట్రైసైకిళ్ళను అందజేశారుఆమె మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. గ్రామాలలో అవసరమైన వసతుల్ని కల్పిస్తున్నామన్నారు.రానున్న ఎన్నికలలో తమకు కావలి నియోజకవర్గ ప్రజలు అండగా వుండాలని ఆమె కోరారు. కావలిని కనకపట్నంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకున్న స్పెషల్ బెడ్స్



**కోవూరు,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌కు సంబంధించి స్పెషల్ బెడ్స్ గురువారం ఆస్పత్రికి చేరుకున్నాయి. ఇప్పటికే ఈ ఆరోగ్య కేంద్రంలో రోగులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంది. ప్రస్తుతం జిల్లాలోని అన్ని సామాజిక కేంద్రాల్లో కోవూరు సీహెచ్‌సీ అన్ని సేవలకు గానూ ప్రథమ స్థానంలో ఉండడం గమనార్హం.

## బేస్‌లైన్ స్టడీపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



**కోవూరు,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బేస్‌లైన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరు మండలంలోని 10వ వార్డు ప్రాథమిక పాఠశాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదవడం, రాయడంలో బాగా వెనుకబడి ఉన్నారని, వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం నాడు-నేడు పథకం కింద నిధులు విడుదల అయ్యాయని, వాటిని ఉపయోగించుకుని నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఆమె వెంట సీఆర్‌పీ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## కోవూరు ఎంపీడీవోగా రామాంజనేయులు



**కోవూరు,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** కోవూరు ఎంపీడీవోగా గురువారం బాపట్ల జిల్లా జె. పంగులూరు నుంచి బదిలీ అయి వచ్చిన బి. రామాంజనేయులు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ ముజీబ్‌లు పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో టైపిస్ట్ హుమయున్, సిబ్బంది ఉన్నారు. కోవూరు ఎంపీడీవోగా పనిచేస్తున్న శ్రీహరి ప్రకాశం జిల్లాకు బదిలీ కాగా జె. పంగులూరులో ఎంపీడీవోగా పనిచేస్తున్న రామాంజనేయులు కోవూరు ఎంపీడీవోగా గురువారం బాధ్యతలు స్వీకరించారు.

## హ్యాట్రిక్ మాజీ వార్డు మెంబర్ మిల్టన్ మృతి



**కోవూరు,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీకి సంబంధించిన హ్యాట్రిక్ మాజీ వ్యార్డు సభ్యులు పూండ్ల జాన్ ఐజాక్ మిల్టన్ బుధవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. ఈ మేరకు గురువారం మిల్టన్ మృతదేహానికి కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతి తెలియజేశారు. ఈ సమయంలోనే గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నేతలు మల్లారెడ్డి, జాన్సన్, నాటకరాణి వెంకట్, తదితరులు ఉన్నారు.

## రౌండ్ టేబుల్ ఇండియా సేవలు స్ఫూర్తిదాయకం



**కోవూరు,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి స్త్రీ , పురుషుల వార్డులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించేందుకు గానూ రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ నిర్వాహకులు సుమారు రూ. 50 వేలు విలువ చేసే ఇన్వర్టర్లను అందజేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని వైద్యులు డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ వంశీకృష్ణలు పేర్కొన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఇన్వర్టర్లను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఈ సంస్థ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో ఈ సంస్థ మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ చైర్మన్లు గాదిరాజు జీవన్‌కృష్ణ, హరికృష్ణలు మాట్లాడుతూ ఇప్పటికే తాము ఈ సంస్థ ద్వారా గతంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఇటువంటి సామాజిక కార్యక్రమాలను మరిన్ని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది సంస్థ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫార్మాసిస్ట్ నరసింహులు, హెడ్ నర్సు ప్రసూనలత, నర్సులు ఉన్నారు.

## రాఘవాచార్యులకు వాస్తురత్న బిరుదు ప్రధానం



**నెల్లూరు,ఫిబ్రవరి1 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు నగరానికి చెందిన తెలుగు అధ్యాపకులు కెస్ రాఘు వా చార్యులకు గురువారం విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ నిర్వాహకులు వాస్తురత్న బిరుదును ప్రధానం చేశారు. జ్యోతిష్య విజ్ఞాన సంస్థ వారు హైదరాబాద్‌లో నిర్వహించిన వాసు_ు సెమినార్‌లో యాదాద్రి లక్ష్మీన రసింహ స్వామి ఆలయ ప్రధాన అర్చక స్వాములు చేతుల మీదుగా రాఘవాచార్యులు ఈ బిరుధును సొంతం చేసుకున్నారు. నెల్లూరు నగరానికి చెందిన రాఘశాచార్యులకు బిరుదు రావటం పట్ల పలువురు అధ్యాపకులు, ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తంచేశాయి.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహ దారిలో వెలసి ఉన్న షిరిడీ సా యి మందిరంలో గురువారం ప్రాత:కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు జగ దీష్ స్వామి ఆధ్వర్యంలో అబి షేక పూజలను సాంప్రదాయ బద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామి వారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మద్దూరి సురేంద్రబాబు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పచ్చిపాల సుజాత, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృ ష్ణారెడ్డి, భక్తులు ఉన్నారు.

## టీడీపీలో చేరనున్న నరసింహారావు



**నెల్లూరు ఫిబ్రవరి 1, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ సీనియర్ నాయకుడు, నగర కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యుడు చాట్ల నరసింహారావు గురువారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో, రూరల్ నియోజకవర్గ శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని,చాట్ల నరసింహారావు,ఆయన కుమారుడ చాట్ల రాజేష్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా చాట్ల మాట్లాడుతూ శ్రీధర్‌రెడ్డి తననుటీడీపీలోకి రమ్మని ఆహ్వానించడం జరిగిందని,తాను అందుకు సిద్ధంగా ఉన్నానని, మాజీమంత్రి పొంగూరు నారాయణతో మాట్లాడి, నారాయణ ఆధ్వర్యంలో త్వరలో పార్టీలో చేరతానని ఆయన చెప్పాడు.

## మీకు అండగా నేనున్నా




**నెల్లూరు ఫిబ్రవరి 1, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని మూలాపేటలోని మల్లిఖార్జునపురంలో నివాసం ఉంటున్న టీడీపీ కార్యకర్త మురగ చంద్ర ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందిన విషయం విదితమే. ఈ తరుణంలో తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ గురువారం చంద్ర కుటుంబాన్ని పరామర్శించి, దశ దిన కర్మల్లో పాల్గొని చంద్ర చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించాడు. ఈ సందర్భంగా నారాయణ ఆయన కుటుంబసభ్యులకు మీకు నేనున్నానంటూ భరోసా ఇచ్చాడు.మీకు ఏఅవసరమొచ్చినా నేరుగా నన్ను కలవచ్చని నారాయణ వారికిచెప్పాడు. ఆయనతో పాటు ఆ డివిజను ఇన్‌చార్జ్ అన్నంగి ప్రసాద్, కప్పిర శ్రీనివాసులు, పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

## స్పర్శ కుష్ఠువ్యాధి అవగాహన సదస్సు

**నెల్లూరు ఫిబ్రవరి 1, ప్రభాతవార్త-వైద్యం** జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టీబి అధికారి డాక్టర్ షేక్ ఖాదర్‌వల్లి, నగరంలోని కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజను కార్పొరేటర్ కర్తమ్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ డివిజనులో గురువారం స్పర్శ కుష్ఠువ్యాధిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా లెప్రసీ లక్షణాలను, చికిత్సను పూర్తిగా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారి డాక్టర్ సమీరా, ఏపిఎంఒ రమణారెడ్డి, సీఒ విజయలక్ష్మి, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## మండల బిజెపి కార్యాలయం ప్రారంభం



**బిట్రగుంట, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలు మండల బిజెపి కార్యాలయాన్ని విశ్వనాధరావుపేట పంచాయతీలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు కందుకూరి వెంకట సత్యనారాయణ, గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్‌లు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో బిజెపి పార్టీని గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు బలమైన శక్తి రూపొందించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడుగా పోరాడాలన్నారు. బిట్రగుంటలో రైల్వేపరంగాఅభివృద్ధి జరగాలంటే బిజెపితోనే సాధ్యమన్నారు. పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం అనంతరం మండలంలోని వివిధ విభాగాలధిపతులతో రాష్ట్ర నేతలు రానున్న ఎన్నికలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నూకసాని శ్రీనివాస యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు నూకసాని రాజ్యలక్ష్మితో పాటు కావలి బిజెపి పట్టణ అధ్యక్షులు కె.బ్రహ్మానందం, నియోజకవర్గ నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యునతికి విద్య ఎంతో అవసరం



**నెల్లూరు,ఫిబ్రవరి1 ప్రభాతవార్త-విద్య** ప్రతి విద్యార్థి జీవితంలో అభివృద్ధి చెందాలంటే విద్య ఎంతో అసవరమని మెటివేరట్స్ వి.సురేష్‌బాబు, డాక్టర్ కాలేషాలు తెలిపారు. గురువారం నగరంలోని స్థానిక రంగనాయకులపేట పిఎంఆర్ పాఠశాలలో ఆవాజ్‌మైనారిటీ డెవలెప్మెంట్ ఫోరమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. రానున్న 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్పులు సాదించేందుకుఅవసరమైన సలహాలు, సూచనలను చేశారు. క్రమశిక్షణతో చదివినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని స్పష్టంచేశారు. విద్యార్థులు అందరూ అన్నీ విభాగాల్లో పోటీ పడి చదవాలన్నారు. కేవలం 45 రోజుల్లో పరీక్షలు ఉన్న సందర్భంగా విద్యార్థులు ఓ నీర్ణీత ప్రణాళికను ఏర్పాటుచేసుకుని మంచి మార్కులు సాధించే విధంగా కృసిచేయ్యాలన్నారు. అలాగే మంచి మార్కులు సాధించలేక పోయిన విద్యార్థులు నిరుత్సాహ పడకుండా మరోమారు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు మస్తాన్, శరత్‌కుమార్, అవాజ్ కార్యదర్శి రషీద్, సభ్యులు చాంద్‌బాషా, ఫయాజ్, రియాజ్, ఇమ్రాన్,అమాన్,ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాపూరు నూతన యంపీడీఓగా సి.గంగయ్య



**రాపూరు,ఫిబ్రవరి 1ప్రభాతవార్త** రాపూరు మండల అభివృద్ధి అధికారిగా సి. గంగయ్య గురువారం పదవీ భాధ్యతలు చేపట్టారు. ఎన్నికలసంఘం నియమావళి మేరకు జరిగిన బదిలీలలో బాగంగా ఆయన చిత్తూరు జిల్లా కలిగిరి మండలం నుండిబదిలీపై రాపూరుకు వచ్చారు. ఈ సందర్భంగా యంపీడీఓ గంగయ్య మాట్లాడుతూ మండలంలోని అందరి సహకారంతోమండలంలో చేప్పాట్టాల్సిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. యంపీడీఓగా భాధ్యతలు చేపట్టిన గంగయ్యను యంపీడీఓ కార్యాలయం సిబ్బంది,పలువురు పంచాయితీ కార్యదర్శులు,పలువురు రాజకీయ నేతలు మర్యాదపూర్వకంగా కలిసారు.

## రాపూరు యంఇఓ శ్రీనివాసులుకు మేయర్‌చే సత్కారం



రాపూరు,ఫిబ్రవరి 1ప్రభాతవార్త రాపూరు మండల విద్యాశాఖాధికారి గుండవోలు శ్రీనివాసులకు నెల్లూరు కార్పోరేషన్ మేయర్ పోట్లూరుస్రవంతి జయవర్ధన్ చేతుల మీదుగా గురువారం ఘన సన్మానం నిర్వహించారు. గత నెల 26వ తేది జాతియగణతంత్ర దినోత్సవం సందర్భంగా నెల్లూరులోని పోలీస్ ఫెరడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ హరినారాయణన్ చేతుల మీదుగా ఉత్తమ విద్యాశాఖాధికారిగా ప్రశంశా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా రాపూరు మండలంలోని ఉపాద్యాయులు ఆయనకు నిర్వహించన ఆత్మీయ సన్మాన సభలో మేయర్‌పాల్గొని యంఇఓ గుండవోలు శ్రీనివాసులకు శాలువా కప్పి,పూలమాల వేసి సత్కరించారు. విద్యా శాఖలో ఎన్నోసేవలను శ్రీనివాసులు అందించారని ఆయనకు ఉత్తమ అధికారిగా అవార్డు రావడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా మండలంలోని పలవురు ఉపాధ్యాయులు ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు,యంఇఓ 2 జిలానీ భాషా తదితరులున్నారు.

## ఆకాష్ రామ్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోరా



**నెల్లూరు టౌన్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సైదాపురం పోలీసు స్టేషన్‌లో జరిగిన లాకప్‌డెత్ విషయంపై చర్యలు తీసుకోరా ఆకాష్ రామ్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోరా అంటూ ఎమ్మార్పీఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనం నందు గురు వా రం ఎమ్మార్పీఎస్ నేతలు ఆకాష్ రామ్ కుటుంబ సభ్యులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధనయక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ, ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు పందిటి అంబేద్కర్ మాదిగలు మాట్లాడుతూ ఆకాష్ రామ్ మృతికి కారణమైన పోలీసులపై చర్యలు నేటి వరకు తీసుకోకపోవడం కారణంఏమిటని ఆరోపించారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోకపోగా యధావిధిగా డ్యూటీలు చేసుకుంటూ ఉంటే బాధితులు మాత్రం న్యాయం కోసం జిల్లా ఉన్నతాధికారుల చుట్టూ తిరుగుతున్నారని అయినప్పటికి బాధితులు ఇచ్చిన ఫిర్యాదుపై చర్యలు ఎందుకు తీసుకోలేదో అర్థం కావడం లేదని అందుకు అధికారులు సమాధానం చెప్పాలని నిలదీశారు. దళితులకు రక్షణ కరువైందని అందుకు ఆకాష్ రామ్ మృతి నిదర్శనమని వారు పేర్కొన్నారు. గత సంవత్సరం జూన్ 20న పోలీసు స్టేషన్‌లో ఆకాష్ రామ్ మృతికి కారణమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున పోరా టం జరిగిందని అప్పుడు స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు ఆకాష్ రామ్ మృతికి కారణమైన అందరిపై చర్యలు తీసుకుంటామని కపట హామీలు ఇచ్చి నేటికి ఎనిమిది నెలలు అవుతున్నా ఇప్పటి వరకు స్పందించక పోవడం అంటే కేవలం దళితుల కాబట్టే ఇప్పటి వరకు చర్యలు లేవని వారు మండిపడ్డారు. వెంటనే స్పం దించి ఆకాష్ రామ్ కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని లేదంటే అవసరమైతే మహాజన నేత మం దా కృష్ణ మాదిగ ఆదేశాలతో ఛలో సైదాపురం పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి వడ్లపల్లి ఈశ్వర్ మాదిగ, వడ్లపల్లి రవణమ్మ ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగపట్ల సింహాద్రి మాదిగ, ఎంఎస్పీ సీనియర్ నాయకులు తాళ్లూరు శేషయ్య మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు ఆర్.చంద్ర మాదిగ, ఎంఎస్పీ నాయకులు కతినత శివయ్య మాదిగ, చింతకుంట అంకయ్య మాదిగ, బాధిత కుటుంబం సభ్యులు వంగపాటి అంకయ్య, సుజాత, అంకోజి, అజయ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ కమీషనర్

**ఆత్మకూరు ,ఫిబ్రవరి1,ప్రభాతవార్త :** ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన షేక్ ఫజు లుల్లా గురువారం తమ కార్యాలయ ఆర్ఐ ఖాసింతో కలసి ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయాలని కమీషనర్‌కు సూచించారు.

## కొత్తపల్లి వద్ద పైలాన్‌ను సందర్శించిన నారా భువనేశ్వరి



**కావలి రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నా రాలోకేష్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర 2 వేల కిలోమీటర్లు పూర్తి చేసిన సందర్భంగా కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పైలాన్‌ను టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పరిశీలించారు. నిజం గెలవాలి పర్యటనలో భాగంగా నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌తో మనస్థాపంతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించేందుకు నారా భువనేశ్వరి గురువారం కొండాపురం మండలానికి విచ్చేశారు. అక్కడి నుండి తిరిగి వెళ్తూ మార్గమధ్యంలోని కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పైలాన్ వద్ద కొంత సేపు ఆగి పరిశీలించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు, మహిళలతో కొంతసేపు ముచ్చటించారు.

## కావలి చెరువు కింద రైతుల్ని ఆదుకుంటున్న ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** కావలి చెరువు కింద రైతుల్ని ఆదుకుంటున్న రైతు బిడ్డ కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అని వైసిపి నేతలు, రైతు నేతలు తెలిపారు. కావలి పట్టణ పాతవూరు కృష్ణుడు బొమ్మ సెంటర్‌లో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైసిపి నేత, ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్ర యాదవ్, కాటా భాస్కర్‌రెడ్డి, పొనుగోటి అనూరాధ, రైతు నేతలు రామసు బ్బారెడ్డి, సమాధి ప్రసాద్, కాటా సుధాకర్‌రెడ్డి, వెంకట రమణారెడ్డి, కాటా సురేంద్రరెడ్డి, గోవిందరెడ్డి, మాధ వరెడ్డి,మండలి కృష్ణారావు, కలికి శ్రీహరిరెడ్డి,తదితరులు పాల్గొని మాట్లాడారు. కావలి పాతవూరు అంటే గుర్తుకొచ్చేది ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అని తెలిపారు. కొంతమంది ఓర్వలేక ఈ ప్రాంత రైతుల పేరుతో అసత్య ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు. మా ప్రాంత రైతులకు ఎమ్మెల్యే అండదండల తో, సూచనలతో ప్రతి ఏట కావలి కాలువ పూడికతీత పనులు జరుగుతున్నాయన్నారు.పాతవూరు ప్రాంతం అభివృద్ధి జరిగిదంటే ఒక్క ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వల్లే సాధ్యమైందన్నారు. పాతవూరు ప్రాంతాన్ని రోడ్లు, డ్రైన్లతో సహా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేశారని కొనియాడారు. రాజకీయంగా ఆయనను ఎదుర్కొలేక పనిగట్టుకొని సోషల్ మీడియాలో ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేయడం మంచిపద్ధతి కాదని హెచ్చరికలు చేశారు. ఎమ్మెల్యేకి అన్ని విధాల అండదండలుగా వుంటామన్నారు. అసత్య ఆరోపణలకు స్వస్తి చెప్పకపోతే చర్యలు చేపడతామన్నారు.

## వైసీపీ పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం



**సైదాపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** రాష్ట్రంలోని వైసీపీ పాలనలో జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు తీవ్ర అన్యాయం చేశారని వెంకటగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ చెప్పారు. మండల కేంద్రమైన సైదాపురంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం జయహో బీసీ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ నాయకులు రాష్ట్ర టీడీపీ కార్యదర్శులు గంగోడు నాగేశ్వరరావు, బొలిగర్ల మస్తాన్ యాదవ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మునిస్వామి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని బీసీలకు చేసిందేమి లేదని, ఎన్నికలకు ముందు వారిని నమ్మించి అధికారంలోకి వచ్చిన తరువాత వారిని గుర్తించుకోవడం మరిచి పో యారని తెలిపారు. చట్టసభల్లో 34శాతం రిజర్వేషన్ టీడీపీ బీసీలకు కల్పించిందని రానున్న ఎన్నికల్లో బీసీ సోదరులు టీడీపీని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, రాజశేఖర్‌రాజు, వెంకటేశ్వర్లురెడ్డి, మస్తాన్ నాయుడు, వరదబండి వెంకటేశ్వర్లురెడ్డి, కృష్ణంనాయుడు, రమణయ్య నాయుడు, శ్రీనివాసులు నాయుడు, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సైదాపురం ఎంపీడీఓగా సుధాకర్ బాధ్యతలు



**సైదాపురం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** సైదాపురం మండలం నూతన ఎంపి డీఓగా జి.సుధాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల నేప థ్యం లో చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం నుండి సైదాపురం మండలానికి రావ డం జరిగిందని సుధాకర్ తెలిపారు. దీంతో ఏవో పురుషోత్తం శివకుమార్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## జొన్నవాడ కామాక్షితాయి సేవలో నారా భువనేశ్వరీ





**బుచ్చి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయిని టిడిపి జాతీయ అద య్క్షులు నారాచంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాజీ కేంద్రమంత్రి పనబాకలక్ష్మీ ,పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి దంపతులు , వేమి రెడ్డి పట్టాభిరామిరెడ్డి,మాజీ మున్సిఫల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ,కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, పలువురు ప్రముఖులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యం నా యుడు దంపతులు ,ఆలయ ఇఒ విరుపార్ఝుల గిరికృష్ణా.ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆమె గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి వేద ఆశీర్వచనం అందిం చారు. అర్చకులు ఆలయ విశిష్టత గురించి వివరించారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, ఎం.వి శేషయ్య,బత్తల హరికృష్ణా,తాళ్ల నరసింహస్వామి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జూగుంట స్నేహలత,జూగుంట పురుషోత్తమ్,బండ్ల కొండయ్య, జొన్నవాడ సర్పంచ్ పెంచలయ్య,మైనార్టీనాయకులు ఖాదర్‌భాషా, సర్దార్,ఎండి మొహుద్దీన్,ఇమ్మడిశెట్టి సుబ్బారావు, ఆత్మకూరు నియోజకర్గ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు కుర్రపాటి మంజులానాయుడు, సర్పంచ్ సోముని ర్మల, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, తిరువాయిపాటి నందకుమార్, ఉమయ్యస్వామి, కౌన్సిలర్ తాళ్ల వైష్ణవి, పలువురు టిడిపి నాయకులు,కార్యర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## నిజం గెలవాలి కార్యక్రమంలో రెండవరోజు పర్యటించిన నారా భువనేశ్వరి



**కందుకూరు,ఫిబ్రవరి1,ప్రభాతవార్త** నిజం గెలవాలి కార్యక్రమంలో 2వ రోజు శ్రీ నారా భువనేశ్వరి పర్యటన గుడ్లూరు మండలంలో కొనసాగింది.ముందుగా గుడ్లూరులోని టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు నారా భువనేశ్వరిని చూసేందుకు వెల్లువలా తరలివచ్చారు.ముఖ్యంగా మహిళలు రోడ్డు కిరువైపులా బారులు తీరి స్వాగతం పలికారు.గుడ్లూరులోని కర్పూరపు సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శిం చారు.సుబ్రహ్మణ్యం చిత్రపటానికి నివాళులర్పించి,ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం 3 లక్షల చెక్కును సుబ్రహ్మణ్యం భార్య రమాదేవికి అందజేశారు. మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధా లుగా అండగా ఉంటుందని ధైర్యం చెబుతూ,సుబ్రహ్మణ్యం లాంటి కార్యకర్తలను పోగొట్టుకోవడం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.అనంతరం దారకానిపాడులో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఒంగోలు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ,నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు,ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్,మా జీశాస నసభ్యులు డాక్టర్ దివి శివరాం,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్యలో కార్మికులకు ఈఎస్ఐ మోగా మెడికల్ క్యాంప్




**నెల్లూరు,ఫిబ్రవరి1 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక శ్రీచైతన్య జూనియర్ కళాశాల ప్రాంగణంలో గురు వారం ఈఎస్ఐ శాఖ ఆధ్వర్యంలో చందా చెల్లింపు కార్మికులకు మోగా మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఈఎస్ఐ మెడికల్ క్యాంప్, ఎకేనగర్ మెడికల్ అధికారిణి డాక్టర్ లీలా కుమారి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఈఎస్ఐ పై కలిగే ప్రయోజనాలు, ఆధార్ సీడింగ్ ప్రక్రియ, వినియోగంపై సలహాలు సందేహాలను వివరించి వాటిని నివృతి చేశారు. అలాగే పెద్ద సంఖ్యలో పాల్గొన్న కార్మికులకు మెడికల్ అధికారులు డాక్టర్ విజయ్‌కుమార్,డాక్టర్ కిషోర్ కుమార్, బిపి,సుగర్, థైరాయిడ్,ఈసీజీ వంటి టెస్టులను నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ కార్యాలయ మేనేజర్ సుదీర్‌కుమార్‌లు, శ్రీచైతన్య కళాశాలల డీన్ శ్రీరామ్, శ్రీచైతన్య పాఠశాలల ఏజిఎం కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు నారా భువనేశ్వరీ రాక ఏర్పాట్లు పరిశీలిన



**కలువాయి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఎన్‌టిఆర్ ట్రస్టు చైర్మన్ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరీ నే డు కలువాయి కి రానున్నట్లు తెలుగుదేశం పార్టీ వెంకటగిరి నియోజకవర్గం నాయకులు రాష్ట్ర ప్రదానకార్య దర్శి డాక్టర్ బొలిగల మస్తాన్‌యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా గురువారం కలువాయిలో ఆయన ఏర్పాట్లు పరిశీలించారు.అనంతరం మాట్లాడుతు చంద్రబాబునాయుడ్ను అక్రమ అరెస్టులు చేసిన సమయంలో తీవ్ర మనోవేదనకు గురై మృతి చెందిన కుటుంబాల వారిని భువనేశ్వరీ పరామర్శించనన్నట్లు ఆమె తెలిపారు. ఇందులో భాగంగా కలువాయికి చెందిన తెలుగుదేశం పార్టీనాయకులు బొలిగర్ల చెన్నయ్య కుటుంబసభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం భువనేశ్వరమ్మ చేతుల మీదుగా అందించనున్నట్లు ఆమె తెలిపారు. చెన్నయ్య మృతి చెందిన సమయంలో కలువాయిలోని ఆయన మృతదేహానికి నివాళులర్పించి చెన్నయ్య కుటుంబసభ్యులను మస్తాన్‌యాదవ్ పరామర్శించిన విషయం విదితమే ఈకార్యక్రమంలో పార్టీనాయకులు వేణుగోపాల్‌రెడ్డి,సంకల రఘురామయ్య, సురేష్‌నాయుడు,హరిబోయిన మల్లికార్జునయ్య,కండే శ్రీనివా స్‌యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

## పార్టీకి కార్యాలయాలే ప్రధానం



**నెల్లూరు ఫిబ్రవరి 1, ప్రభాతవార్త-వైద్యం** కార్యాలయాలు, కార్యకర్తలు, కార్యక్రమాలే రాజకీయపార్టీలకు గుం డెలాంటివని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధ్రీశ్వరి పేర్కొన్నారు. గురు వారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు ఎన్నికల కార్యాలయాన్ని పురంధ్రీశ్వరి వర్చువల్‌గా నర్సాపురం, భీమవరం నియోజకవర్గం నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులను, కార్యక్రమాలను రూపకల్పన చేయాలన్న అందుకు ప్రధానమైన, అనుకూలమైనవి కార్యాలయాలేనని పురంధ్రీశ్వరి అన్నారు. మనం నేటి నుండి ఎన్నికల నగర మోగించామని, కార్యకర్తలను నిర్దేశిస్తూ మీరంతా పార్టీకి గుండె చప్పుడులని ఆమో అన్నారు. బీజేపీ అంటే అన్నిపార్టీల కంటే విభిన్నమైన పార్టీఅని, కార్యకర్తల కష్టాన్ని గుర్తించి గౌరవిస్తుందన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తకి ఎప్పుడు పెద్దపీట వేస్తుందని, 2014 ముందు టీవీ ఆన్‌చేస్తే ప్రతిరోజు ఏదో ఒకస్కాం బయటపడేదని, 2014 తరువాత స్కీములు వెలువడుతున్నాయని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అవినీతికి తావులేకుండా పాలన సమర్థతతో కూడినటువంటి పాలనతోపాటుగా సమా జంలో ఉన్న ప్రతివర్గం వారికి న్యాయం చేసేదిశగా అడుగులు వేస్తోందని దగ్గుబాటి అన్నారు. రాజధాని లేనటువంటి రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఒక్క ఆంధ్రానేనని ఆమె విమర్శించారు. వికసిత భారత్ సంకల్ప యాత్ర ద్వారా అధికారులు ప్రతి కేంద్ర ప్రభుత్వ పధాకాన్ని ప్రజలకు విశ్లేషించి చెప్పటం వలను ఇప్పుడు ప్రజలకు అర్థం అవుతుందని, ప్రతి పథకం కూడా కేంద్ర అమలు చేస్తుంటే ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఏమిచే స్తోందని వారు ప్రశ్నిస్తున్నారన్నారు. కేంద్ర పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం స్టిక్కర్లు అంటించుకుంటున్నారని ప్రజలకు అర్థం అవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి, సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, కందికట్ల రాజేశ్వరి, కర్నాటి ఆంజనేయరెడ్డి, బి శ్రీనివాసులు, పోట్లూరి శ్రీనివాసులు, పి నారా యణరెడ్డి, నరసింహనాయుడు, కాలం బుజ్జిరెడ్డి, యర్రబోలు రాజేష్, యశ్వంత్‌సింగ్, ముక్కు రాధాకృష్ణగౌడ్, దాసరి ప్రసాద్, చిలకా ప్రవీణ్‌కుమార్, మిడతల రమేష్, మండ్ల ఈశ్వరయ్య, గంజిం పెంచలప్రసాద్, ఇండ్ల రఘురామయ్య, మల్లిఖార్జున్‌రెడ్డి, కరణం సుభాషిణి, గుత్తా అశోక్‌నాయుడు, యాకసిరి ఫణిరాజు, ప్రసాద్, పిడుగు లోకేష్, నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## చేజర్లలలో బిజెపి పదాధికారుల సమావేశం



**చేజర్ల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** మండలకేంద్రమైన చేజర్లలో సాయి కళ్యాణ మండపంలో గురువారం బిజెపి పధాధికారుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈకార్యక్రమం బిజెపి మండలాద్యక్షులు గుం డాల విజయ్‌బాస్కర్‌రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు . అనంతరం ఆయన మాట్లాడుతు పల్లెకు పోదాం కార్యక్ర మాన్ని భారతీయ జనతాపార్టీనాయకులందరు విజయవంతం చేయాలని కోరారు. అలాగే ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను,అభివృద్ధిని, గడగడపకు తీసుకొని వెళ్లాలని కార్యక ర్తలను కోరారు. మండలంలోని అన్ని భూత్ కమీటిలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచిం చారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్‌నాయకులు కుంకుబాలయ్యనాయుడు, బత్తల కృష్ణయ్య, వరికూటి ప్రేమ్ చంద్,పెంచలయ్య, కామంచి భద్రయ్య, కోటేశ్వర్‌రెడ్డి,మహేష్,నెల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి తదితర కార్యకర్తలు నాయకులు పాల్గోన్నారు.

## ఏపబి చైర్మన్‌ను పరామర్శించిన మస్తాన్‌యాదవ్



**కలువాయి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** వైఎస్ఆర్ సిపి మండల నాయకులు ఏపబి చైర్మన్ చల్లారఘురామిరెడ్డిని వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీనాయకులు రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ బులిగల మస్తా న్‌యాదవ్ గురువారం పరామర్శించారు.రఘురామిరెడ్డికి ఇటీవల శస్త్రచికిత్స జరిగిన నేపద్యం లో కలువాయి లోని ఆయన ఇంటికి వెళ్లి మస్తాన్‌యాదవ్‌ను పరామర్శించారు. రఘురామిరెడ్డి త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా మస్తాన్‌యాద్‌వ్ ఆకాంక్షించారు.

## కొడవలూరు ఎంపీడీవోగా ప్రద్యుమ్న కుమార్



**కొడవలూరు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** కొడవలూరు మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా పి. సుబ్రహ్మణ్యం బదిలి కావడంలో అయన స్థానంలో ప్రకాశం జిల్లా నుండి పరుచూరు మండలం ఎపిడీవోగా పనిచేస్తున్న వి.ప్రద్యుమ్న కుమార్ గురువారం కొడవలూరు మండలం ఎంపిడీవోగా బాధ్యతలు చేపడుతూ ఫైల్ మీద సంతకం చేశారు.

## తహసిల్దార్ చొప్పాకు ఘన సన్మానం



**వింజమూరు ,ఫిబ్రవరి1,ప్రభాతవార్త :** వింజ మూరు మండల తహసిల్దార్‌గా పనిచేస్తున్న చొ ప్పా రవీంద్రబాబు బదిలీపై బాపట్లకు వెళు తు న్న సందర్భంగా గురువారం కార్యాలయ సిబ్బంది శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను కొనియా డా రు. ఈసందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అలసత్వం లేకుండా పని చేస్తూ ఉన్నతాధికారుల సూచనలు , సలహాలు పాటిస్తూ విధులు నిర్వహించాలన్నారు. ప్రజ లను కార్యాలయం చుట్టూ తిప్పకుండా వెంటనే వారి పనులను పూర్తిచేసి పంపాలన్నారు. అప్పుడే మనపై గౌరవం పెరుగుతుందన్నారు. కొంతమంది విఆర్‌ఒలను విధి నిర్వహణలో సున్నితంగా మందలించినప్పటికీ కేవలం ప్రజలకు సేవలందించాలనే తప్ప వ్యక్తిగతంగా తీసుకోవద్దన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ శిరాజ్, సర్వేయర్ ఖాదర్‌హుసేన్, సీనియర్ అసిస్టెంట్ సి.హెచ్.సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు,విఆర్‌ఒలు సయ్యద్ శిరీషాబేగం, నాగూర్‌బీ, శీనయ్య, రవితేజ, వెంగయ్య, కంప్యూటర్ ఆపరేటర్ కృష్ణ, శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నగరపాలక పంచాయితీ కో ఆప్షన్ మెంబర్‌గా దస్తగిరి

**బుచ్చి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ నందు మోర్ల సుప్రజ అద్యక్షతన సమావేశం నిర్వహించారు. మొత్తం 6 అజెండాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఎస్.కె.దస్తగిరిని కో ఆప్షన్ మెంబర్‌గా ఎన్నిక చేయడం జరిగింది. రహదారులు, భవనాలు,త్రాగునీరు, పారిశుద్ధ్య పనులలో అవగాహన ఉన్నందున దస్తగిరిని కో ఆప్షన్ మెంబర్‌గా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, మున్సిఫల్ సిబ్బంది,వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు,పరీక్షల అట్టలు పంపీణి




**బుచ్చి ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** సహారా ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ వారి ఆద్వర్యం లో బుచ్చిరెడ్డిపాళెం ఖాజాన గర్‌లోని ప్రాథమిక ఉన్నత పా ఠశాలలో బాలబాలికలకు ప రీక్ష అట్టలు, మద్యహ్న బోజ నం పథకం ప్లేట్లు పంపీణి చేశారు. ఈకార్యక్రమానికి ము ఖ్య అతిథిగా ఎంఇఒ దిలీప్‌కు మార్ పాల్గోన్నారు. సహారా ఎడ్యుకేషనల్ వ్యవస్థాపకులు యజ్ఞాని భాషాను ఆయన అభినందించారు. దాతల సహకారం మరువలేనిదనియస్దానిభాషా అభినందించారు. ఈకా ర్యక్ర మానికి సహాయం చేసిన దాత అక్బర్‌కు సంస్థ తరపున కృతజ్ఞతలు తెలిపారు. పాఠ శాల ప్రధానో పాధ్యా యులు టి మస్తానయ్య, సిఆర్‌పిలు మల్లేశ్వర్‌రెడ్డి, మహేష్‌బాబు, సురేఖ, ఉపా ధ్యాయులు పాల్గోన్నారు.